



18 వసంతాలు
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
గురువారం 26 సెప్టెంబర్ 2024 : పేజీలు 8


# మట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి

### రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్సీ



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల, వేముల, వేంపల్లి మండలాలలో పలు నిర్మాణ సంస్థలు అక్రమంగా తరలిస్తున్న మట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని కోరుతూ రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు పత్రికా ముఖంగా తెలియజేస్తూ పులివెందుల నియోజకవర్గం పరిధిలో బెంగుళూరు అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు జరుగుతున్నాయి. ఈ రహదారి వలవ ఈ ప్రాంత రేఖలు మారుతాయి. కానీ రహదారి పనులు చేస్తున్న నిర్మాణ సంస్థలు మట్టి, గ్రావెల్, రాయిని అనధికారంగా లక్షల క్యూబిక్ మీటర్ల పరిమాణాన్ని అక్రమంగా. తరలిస్తున్నారు. ఒక గంపెడు మట్టి తీయాలన్నా ప్రభుత్వ అమమతి తప్పని సరి. కానీ వీరి నిర్వాకం వలన ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో రావాల్సిన కోట్ల రూపాయల రాకుండా పోతున్నది. దాని వలన ఈ ప్రాంతం స్థానిక సంస్థలకు రావాల్సిన ఆదాయం కూడా పోతున్నవని, మనవి చేయడమేమనగా అక్రమంగా మట్టి, గ్రావెల్, రాయిని తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే వాటిని ఆపివేయాలని కోరుచున్నాను. అలాగే ఎంత పరిమాణంతో అక్రమంగా తరలించారో, దానిని లెక్క గట్టి వారికి అపరాధ రుసుము కూడా వేయాలని కోరుచున్నాను, రెవిన్యూ సిబ్బందితో నిరంతర నిఘాను ఉంచి అక్రమాలపై ఉక్కుపాదం మోపాలని మనవి చేస్తూ రెవెన్యూ శాఖకు కోరడం జరుగుతుందని తెలియజేశారు.

## సంక్షోభంలోనూ సంక్షేమాన్ని
# అందిస్తున్న ఘనత చంద్రబాబుదే

### చమర్తి జగన్ మోహన్ రాజు



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ : సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతున్నది రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం నందు పర్యటిస్తూ "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో అరాచకం, విధ్వంసం రాజ్యమేలాయని అన్నారు.ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో ముందుకు దూసుకెళుతోందన్నారు.ఆరు నెలల్లో "సూపర్ సిక్స్" పథకాలన్నీ అమలు చేస్తామని ఆయన ప్రజలకు భరోసా కల్పించారు. వాలంటీర్ల వ్యవస్థతో పని లేకుండానే పెన్షన్లు విజయవంతంగా అందించామన్నారు రాబోయే ఐదు సంవత్సరాల లోపల 20 లక్షల ఉద్యోగాలు అందించే దిశగా ఇండియా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. 100 రోజుల ప్రభుత్వ పాలన,సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలని ఆయన నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ రాష్ట్ర కల్లుగీత కార్మిక డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, అడ్వకేట్ రామదాసు,ఒంటిమిట్ట యువ నాయకులు 3లో

# స్వచ్ఛతాహిసేవా కార్యక్రమం ద్వారా కడప నగరాన్ని క్లీన్, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దాలి

### స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి.
### జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప కార్పొరేషన్ మేజర్‌న్యూస్ : స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, కడప నగరాన్ని క్లీన్, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి లు సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక రాయచోటి ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద స్వచ్ఛతాహి సేవ సైకిల్ ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ శివ శంకర్ నేటితోపాటు కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి, టిడిపి పోలిట్ బ్యూరో శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. ఈ సైకిల్ ర్యాలీని కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను జరుపుకుంటున్నామన్నారు. అక్టోబర్ 2వ తేదీన స్వచ్ఛతాహి సేవ ముగింపు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం జరుగుతుందని చెప్పారు. అందులో భాగంగా ప్రతిరోజు ఒక అంశంపై జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలను నిర్వహించుకుంటూ ముందుకెళ్తున్నామని అన్నారు. కడప శాసనసభ్యులు, నగరపాలక సంస్థ కమిషనర్ వారి ఆధ్వర్యంలో కడప నగరంలో పెద్ద ఎత్తున సైకిల్ ర్యాలీని నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు సూచనలను 5లో

# చేనేత రంగం అభివృద్ధికి బొమ్మిశెట్టి పురుషోత్తం సేవలు అమోఘం

### తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలక పాత్ర
### స్కిల్ డెవలప్మెంట్ ట్రైనరుగా వివిధ రాష్ట్రాలలో సేవలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అలుపెరగని సైనికుడుగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన మాజీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ మరియు రాష్ట్ర చేనేత విభాగం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం అహర్నిశలు సేవలు అందిస్తున్నారు.గత రెండున్నర దశాబ్దాలుగా పార్టీ కోసం అనేక పోరాటాలు చేస్తూ, చేనేత కార్మికులకు,పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు వారధిగా నిలిచారు.అలాగే మదనపల్లి పట్టణంలో 34,35,1,2,4 వార్డులలో పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తూ,ప్రజలతో మమేమకై,పార్టీకి కంచుకోటగా మార్చారు.అంతే కాకుండా తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నా,ప్రతిపక్షంలో ఉన్న నమ్మిక పార్టీ సిద్ధాంతాలకు లోబడి ఎన్ని సమస్యలు, కష్టాలు ఎదురైన ఎదురొడ్డి నిలబడ్డాడు.అంతేకాకుండా సిల్క్ టౌనుగా పేరుగాంచిన నీరుగట్టువారిపల్లెలో చేనేత రంగానికి,కార్మికులకు అండగా నిలిచి 2009 సంవత్సరంలో 1860 మందికి ముద్రాలోన్లు అందించారు.అదే విధంగా 2010 సంవత్సరంలో 8750 మం దికి కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డులు పంపిణి చేశారు.చేనేత క్లస్టర్ నందు డిజైనరుగా, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనరుగా విశేష సేవలు అందించారు.వినియోగదారుల అభివృద్ధికి తగ్గట్టుగా చేనేత రంగంలో పోటీపడి మనుగడ సాగించాలంటే ఇప్పుడున్న శిక్షణ అందించడం 3లో

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

## మండల వ్యవసాయ అధికారి జాకిర్ షరీఫ్



కలసపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని సింగరాయపల్లె, మహానంది పల్లె గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి జాకిర్ షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా, వరి, మినుము పంటలను సందర్శించడం జరిగింది. తరువాత గ్రామసభ నిర్వహించడం జరిగింది, ఈ గ్రామ సభలో మండల వ్యవసాయ అధికారి జాకిర్ షరీఫ్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు వరి, మినుము పంట యాజమాన్యంలో సూచనలు ఇవ్వడం జరిగినది మండల వ్యవసాయ అధికారి, ఎస్ జాకీర్ షరీఫ్ తెలిపారు ముఖ్యంగా రైతులు వరి పంటలో సుడి దోమ యాజమాన్య పద్ధతులు మరియు పిచికారి చేయవలసిన మందులు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు కె. మునికుమారి, అశోక్ కుమార్, పసు సంవర్ధక సహాయకులు, ఏపీ.సి.ఎన్.ఎఫ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీకి దారేది



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వంలో పేదలకు ఇంటి కల పేరుతో నిర్మించబడిన కాలనీలకు చాలావరకు మట్టి దారులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటుచేసి ముగించారు. తప్ప శాశ్వత పరిష్కారం అంటూ లేకుండా పోయింది. మం డల పరిధిలోని చిలమకూరు గ్రామంలో గత రాత్రి కురిసిన వర్షానికి రోడ్డు మొత్తం బయటకు రాలేని పరిస్థితి తాత్కాలిక రోడ్లు కాకుండా శాశ్వతమైన రోడ్లు, వర్షపు నీరు అటువైపుగా వెళ్లడానికి కలవర్టులు నిర్మించాలని కాలనీవాసులు, ఎంపీటీసీ నవీన్ కుమార్ అధికారులను కోరుతున్నారు.

# కూరగాయల మార్కెట్‌ను శుభ్రంగా ఉంచుకోవాలి

## కూరగాయల మార్కెట్లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల శ్రీ రంగనాథ స్వామి కూరగాయల మార్కెట్ నందు కూరగాయల వ్యాపారాలు చేసేవారు మార్కెట్‌ను శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తూ, బుధవారం స్వచ్ఛతాహి సేవ 2024 కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ రాముడు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ కూరగాయల అంగళ్ల యజమానులతో మాట్లాడుతూ పాడయి పోయిన కూరగాయలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తడి చెత్త పొడి చెత్త గా వేరుచేసి పురపాలక చెత్త సేకరణ వాహనాలకు అందించాలని కోరారు. కూరగాయల మార్కెట్‌ను శుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం శానిటరీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# యర్రగుంట్ల కమీషనర్‌గా శేషపాణి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: యర్రగుంట్ల మున్సిపల్ నూతన కమిషనర్ శేషపాణిని జమ్మలమడుగు నియోజకవర్గ జనసేన పార్టీ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని పలు సమస్యలను కమిషనర్ తో చర్చించారు. పారిశుద్ధ్య లోపం వలన ప్రజలు అనారోగ్యాలకు, అనేక ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని అటువంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.

# కడపకు ద్రోహం చేయడం చంద్రబాబుకు తగదు

## రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి



కడప రూరల్ మేజర్ న్యూస్: రాయలసీమ ప్రజలను నిలువెల్లా ముంచి కడప ప్రజలకు నిరుద్యోగ యువతకు చంద్రబాబు ద్రోహం చేయడం తగదని రాయల సీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ రవిశంకర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు బుధవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కడప కొప్పర్తి లోని ఎంఐసిని అమరావతికి తరలించడం దుర్మార్గమన్నారు శ్రీశైలంలో నీటి మట్టాన్ని మినిమం బాలన్స్ వరకు నిలువ చేయాలని,రాయలసీమ ప్రజలను తెలంగాణ వాళ్లు, ఆంధ్రావాళ్లు ఇద్దరు కలిసి పోటీపడి సాగు నీటిని వాడుకుం టున్నారని ఆయన ఆరోపించారు. 215 టీఎంసీలు ఉండాల్సిన శ్రీశైలం ప్రాజెక్టులో మంగళవారం ఉదయానికి 130, 140 టీఎంసీలకు పడిపోయాయని, రానున్న వేసవి కాలానికి 50, 60 టీఎంసీలకు చేరుకున్న ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని, ఉద్దేశపూర్వకంగా రాయలసీమకు అన్యాయం చేయడమేనని ఆయన దుయ్యబట్టారు టిడిపి ప్రభుత్వ చర్యలు ఇలాగే కొనసాగితే ప్రత్యక్ష ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్టియు రాష్ట్ర కార్యదర్శి సిద్దిరామయ్య,నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగల ప్రసాద్, నగర నాయకులు గంగన్న, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# జడ్పీ కాంప్లెక్స్ రూములను ప్రారంభించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: కడప నగరంలో నూతనముగా నిర్మించిన జడ్పీ కాంప్లెక్స్ భవన సముదాయాలను బుధవారం రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో కాంప్లెక్స్ రూములను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శివశంకర్, జడ్పి ఛైర్‌పర్సన్ శారద తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో మనోవికాసాన్ని పెంపొందించుటకు చెకుముకి పరీక్షలు అవసరం



కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మనోవికాసాన్ని.విజ్ఞానాన్ని పెంపొందించుటకు చెకుముకి పరీక్షలు ఎంతో అవసరమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తా ,ప్రభావతి తెలిపారు. బుధవారం ఆమె పాఠశాలలో సుమారు వంద మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ పాఠ్యపుస్తకాల మీదనే కాకుండా జనరల్ నాలెడ్జ్ మీద కూడా అవగాహన కలిగే విధంగా ఇలాంటి పోటీతత్వ పరీక్షలు ఎంతో అవసరమని అన్నారు. గణితం ,సైన్స్, ఇంకా అనేక అంశాల పైన సరికొత్త నూతన పద్ధతిలో ఇచ్చే ప్రశ్నలకు వారు అవగాహన చేసుకుని చక్కని క్రమంలో సరైన జవాబులను గుర్తించి వారి మనోవిజ్ఞానాన్ని వికసింప చేసేందుకే ఈ పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మండల జనవిజ్ఞానిక వేదిక సెక్రెటరీ జి. గురయ్య మరియు సైన్స్ ఉపాధ్యాయులు, రమణాచారి, శ్రీనివాసులు, కృష్ణవేణి పాల్గొన్నారు.

# స్వచ్ఛతాహిసేవా కార్యక్రమం ద్వారా కడప నగరాన్ని క్లీన్, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి)

పాటిస్తూ స్వచ్ఛ కడపను సాధించే దిశగా ప్రయత్నం చేయుటకు ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నామన్నారు. కడప జిల్లా స్వచ్ఛ కడపగా తీర్చిదిద్దుకుంటూ ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి మాట్లాడుతూ దేశానికి అత్యంత అవసరమైనది స్వచ్ఛభారత్ అన్నారు. మనమందరం క్లీన్ అండ్ గ్రీన్ నగరాన్ని తయారు చేసుకోవాలన్న నినాదంతో దేశం మొత్తం పై కార్యక్రమాలను జరుపుకుంటున్నామన్నారు. అందులో భాగంగానే కడప నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహిస్తూ, రాయచోటి రోడ్డు వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేయడం జరుగుతోందన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. త్వరలో అంగళ్లలో ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం జరుగుతుందని ప్రత్యామ్నాయంగా క్లాత్ కవర్లను తీసుకురావడం జరుగుతుందని చెప్పారు. స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా తయారుచేసిన క్లాత్ కవర్లను అతి తక్కువ ధరతో పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు కొనుగోలు నిమిత్తం అంగళ్లకు వెళ్లే సమయంలో సొంతంగా బ్యాగులను తీసుకొని వెళ్లాలని, అవసరమైన వస్తు సామాగ్రిని తీసుకువెళ్లాలని అన్నారు. అలాగ చేస్తేనే కడప నియోజకవర్గాన్ని త్వరగా క్లీన్, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకోవచ్చునన్నారు. మనమందరం చేయి చేయి కలిపి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగస్వాములై ముందుకెళ్లాలన్నారు. టిడిపి పోలీట్ బ్యూరో శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర, దేశ



వ్యాప్తంగా జరుపుకుంటున్న స్వచ్ఛతాహి సేవ ర్యాలీని విజయవంతం చేయాలని అన్నారు. తొలుత స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా సైకిల్ ర్యాలీని కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఈ ర్యాలీ రాయచోటి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి ఊటుకూరు మీదుగా పులివెందల రింగ్ రోడ్డు వరకు కొనసాగి ముగిసింది. తదనంతరం కడప కన్వెన్షన్ హాల్ వద్ద జిల్లా కలెక్టర్ శివ శంకర్ నేటితోపాటు కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి, టిడిపి పోలీట్ బ్యూరో శ్రీనివాసులు రెడ్డి మొక్కలు నాటి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు

## బిజెపి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుమల లడ్డు వివాదంపై సామూహిక ర్యాలీ



ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: బిజెపి నేత గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుమల లడ్డు వివాదంపై ఓబులవారిపల్లె మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయం నుండి రైల్వే స్టేషన్ వరకు సామూహిక ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని నాశనం చేసే వైసిపిని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చిన్న రెడ్డి రాజగోపాల్ రెడ్డి మండల సెక్రెటరీ రామిరెడ్డి బుచ్చిరెడ్డి టిడిపి నాయకులు శివయ్య నాయుడు వంకన శివ రెడ్డి వంకన శ్రీకాంత్ రెడ్డి జనసేన నాయకుడు కటికం నాగేంద్ర, సుమంత్ రెడ్డి, సానుగారి శేషారెడ్డి, రామిరెడ్డి, బుచ్చిరెడ్డి , మురళీమోహన్ రెడ్డి, శివారెడ్డి , ఎన్డీఏ కూటమి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు 'ఆపదమిత్ర' శిక్షణ



రాయచోటి, మేజర్ న్యూస్: పకృతి విపత్తులు సంభవించినప్పుడు తీసుకునే ముందస్తు జాగ్రత్తలపై'ఆపద మిత్ర' కార్యక్రమం ద్వారా ఇచ్చే శిక్షణ పొందడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు, యూనిట్ లీడర్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి కోరారు. బుధవారం ఉదయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఆపదమిత్ర' కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలు, భూకంపాలు, కొండ చరియలు విరిగిపడడం వంటి విపత్తులు సంభవించినప్పుడు తక్షణం బాధిత ప్రజలకు సహాయంఅందించేందుకు, ముందు జాగ్రత్తలు తీసుకునేందుకు వీలుగా జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్‌డీఎంఏ) 'ఆపద మిత్ర' కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా పౌరులకు శిక్షణ ఇవ్వడం జరుగుతూ ఉందన్నారు. విపత్తులు సంభవించినప్పుడు తక్షణం ఎలా స్పందించాలి, ప్రజలను ఆపద నుంచి ఎలా కాపాడాలి, స్వచ్ఛంద సేవ సంస్కృతిని ప్రోత్సహించడం వంటి విషయాలపై 'ఆపద మిత్ర' కార్యక్రమం ద్వారా 7 రోజులు పాటు శిక్షణ ఇస్తారన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో శిక్షణ పొందిన రేంజర్స్, రోవర్స్, యూనిట్ లీడర్లు ఈనెల 30 తేదీ లోపల గూగుల్ ఫామ్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ శిక్షణ పొందడానికి కనీసం 7వ తరగతి వరకు చదివి, 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయసు కలిగి, శారీరకంగా, మానసికంగా దృఢత్వం కలిగిన వారై ఉండాలన్నారు. శిక్షణా కాలంలో ఉచిత భోజనం, వసతి కల్పించబడుతుందన్నారు. శిక్షణ అనంతరం ఇచ్చే సర్టిఫికెట్ కు విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు. శిక్షణ పొందిన వాలంటీర్లు అందరికీ ఉచితంగా లైఫ్ మరియు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించడం జరుగుతుందన్నారు. అంతేకాక విపత్తు ఉపశమన పరికరాలు ఉన్న 'ఎమర్జెన్సీ రెస్పాండర్ కిట్' ను అందజేయడం జరుగు తుందన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారు ప్రాణాలను రక్షించడంలో, రెస్క్యూ పనులు చేపట్టడంలో అవసరమైన నైపుణ్యాలు గల, దేశం గర్వించదగ్గ ఒక వాలంటరీ దళంలో సభ్యులుగా ఉంటారనే విషయాన్ని మరవరాదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఉపాధ్యాయులు రెడ్డన్న, రామయ్య, దేవ ప్రసాద్ రెడ్డి, రెడ్డయ్య రాజు విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం కల్పించిన ట్రాఫిక్ సిఐ విశ్వనాథరెడ్డి




రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నాడు విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై ట్రాఫిక్ సిఐ విశ్వనాథరెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పై బడిన వారు మాత్రమే వాహనాలు నడపాలన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలతో పాటు వాహనదారులు రికార్డులను కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని కోరారు.యువత ర్యాస్ డ్రైవింగ్ చేయడం వల్లే ప్రమాదాల బారిన పడుతున్నారని తగు జాగ్రత్తలు పాటించి రోడ్డు పై తమ తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని వారికి సూచించారు.రోడ్డు పై వేరొక వాహనం క్రాస్ చేసే సమయంలో సిగ్నల్స్ ను తప్పని సరిగా వినియోగించుకోవాలన్నారు.రద్దీ ప్రదేశాలలో రవాణా శాఖ అధికారులు తగు జాగ్రత్తలతో వాహనాలు నడపలన్నారు.రోడ్డు పై నడిచే పాదచారులను వాహనదారులు గౌరవించాల న్నారు. రోడ్డు పై ఏదైనా అనుకొని ప్రమాదం జరిగి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి మానవత దృక్పథంతో వారిని వైద్యశాలకు వెళ్లేలా సహాయ సహకారాలు అందజేయాలన్నారు.

## సంక్షోభంలోనూ సంక్షేమాన్ని

(మొదటి పేజీ తరువాయి)



హరినాథ్ రెడ్డి,ఒంటిమిట్ట శివారెడ్డి,మోదుగుల నరసింహులు, ఈశ్వరయ్య, డాక్టర్ శివ, గురయ్యా బాల మునియ భాకరాపేట సర్పంచ్ ప్రతాప్,బొడ్డే రమణా నాయుడు,చౌడయ్య,శరత్ రెడ్డి,కృష్ణారెడ్డి, మౌలాలి, సుంకేసుల చౌడయ్య, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రంగం అభివృద్ధికి బొమ్మిశెట్టి పురుషోత్తం సేవలు అమోఘం

(మొదటి పేజీ తరువాయి)



ద్వారా చేనేత కార్మికులకు ప్రావీణ్యం పెంచారు. ఇందులో భాగంగా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు,అనంతపురం, కడప, నెల్లూరు,కర్ణాటక రాష్ట్రంలో చిక్మంగళూర్,చిక్‌బల్లాపూర్,చింతామణి,వై.యస్.ఎన్.కోట,తెలంగాణ రాష్ట్రంలో పోచంపల్లి తోపాటు వివిధ ప్రాంతాలలో పర్యటించి నైపుణ్య శిక్షణను అందించారు.చేనేత రంగంలో జిల్లా,నియోజకవర్గం,మండల స్థాయిలో ప్రత్యేకంగా సేవలు అందించిన ఘనత ఈయనకే దక్కుతుంది.చేనేత విభాగంలో ఐదు సంవత్సరాలు సేవలు అందించి 2014 ఎన్నికల సమయంలో ఏపి ముఖ్యమంత్రిగా చంద్రబాబును చేసుకోవాలనే ఆశయంలో పదవికి రాజీనామా చేసి ప్రత్యక్ష రాజకీయాలోకి వచ్చారు.అప్పటి నుండి నేటి వరకు నిరంతరం ప్రజల్లోనే వుంటూ తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు నిర్వహించడంలో క్రియాశ్రీలక పాత్ర పోషించారు.2024 అసెంబ్లీ ఎన్నికల్లోను ప్రతిపక్ష వైకాపాకు గట్టిపట్టున్న వార్డులోనూ టిడిపి అత్యధికగా ఓట్లు వచ్చేలా చేసి,పార్టీ విజయానికి అండగా నిలిచారు.పార్టీ అంటే ప్రాణంగా,పార్టీ అధినేత మాటే వేదంగా,వారి పిలుపు మేరకు 25 ఏళ్లకు పైగా పార్టీ కోసం నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారు బొమ్మిశెట్టి పురుషోత్తం.

## శుభ్రతపై నడుం బిగించిన అధికారులు

### సూర్య దినపత్రిక వార్తకు స్పందన



చిట్వేలి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్లక్ష్యంపై సూర్య దినపత్రిక లో వార్త ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే తక్షణమే స్పందించిన సంబంధిత అధికారులు చిట్వేలి పరిసర ప్రాంతాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించడం జరిగింది సూర్య దినపత్రికకు యాజమాన్యానికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో సూర్య దినపత్రిక ముందంజలో ఉందని వారు కొనియాడారు అలాగే తక్షణమే స్పందించిన అధికారులకు కూడా మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

## మదనపల్లె ప్రెస్‌క్లబ్ ప్రజలకు అండగా నిలవాలి : ఎమ్మెల్యే



మదనపల్లె, మేజర్‌న్యూస్ : నూతన ప్రెస్‌క్లబ్ ఏర్పాటును ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్వాగతించారు.అలాగే కమిటీ సభ్యులకి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎమ్మెల్యే షాజహాన్ బాషాను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.మదనపల్లె ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు ప్రజల పక్షం వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కమిటీ సభ్యులకు సూచించారు.మంగళవారం మదనపల్లెలో ది మదనపల్లె ప్రెస్‌క్లబ్ పేరుతో నూతన ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసి,కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ది మదనపల్లె ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు నక్కింటి మోహన్ ఆద్వర్యంలో నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే షాజహాన్ బాషాను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సన్మానించారు.ది మదనపల్లె ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు కలకడ వేణుగోపాల్, అధ్యక్షుడు నక్కింటి రవీంద్ర,ప్రధాన కార్యదర్శి యుగంధర్,కోశాధికారి ఎం.శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు నానబాల కుమార్, పి.మధుకర్, సహాయ కార్యదర్శులు ఈశ్వర్ రెడ్డి,సభ్యులు శ్రీనివాసులు రెడ్డి,అశోక్ కుమార్ ప్రెస్‌క్లబ్ సభ్యులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా అభినందనలు తెలిపారు.పాత్రికేయుల సమస్యల పైన నిరంతరం కృషి చేసే మదనపల్లె విలేకరులకు అండగా వుంటామని హామీ ఇచ్చారు.

# పాఠశాల భవన నిర్మాణాల్లో నాణ్యత కొరవ

- చిన్నపాటి వర్షానికే గోడలకు నెమ్ము
- దేవస్థానం మాజీ చైర్మన్ జయచంద్రారెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: గత వైకాపా పాలనలో జరిగిన పాఠశాల భవన నిర్మాణ పనుల్లో నాణ్యత కొరవడిందని దేవస్థానం మాజీ చైర్మన్, టిడిపి నేత సింగారెడ్డి జయచంద్రారెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల భవనాలను ఆయన పరిశీలించారు. చిన్నపాటి వర్షానికే గోడలకు నెమ్ము ఎక్కిందని, గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని ఆయన ధ్వజమెత్తారు. ఏదో హడావుడిగా పనులు చేసి ప్రారంభించారన్నారు. తరగతి గదుల్లో నెమ్ము ఎక్కిందని, కొన్ని చోట్ల స్లాబ్ ద్వారా నీటి చుక్కలు కారుతుందన్నారు. కోట్లు వెచ్చించి నిర్మించిన ఈ పరిస్థితి దాపురించడం శోచనీయమన్నారు. 2022, జులై 7న అప్పటి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దీన్ని ప్రారంభించారన్నారు. రెండేళ్లకే ఇలా చోటుచేసుకోవడం విడ్డూరమన్నారు. పనుల్లో నాణ్యత కొరవడిందని, అధికారుల నిర్లక్ష్యం కనపడుతుందని ఆరోపించారు. అలాగే విధ్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ కూడా పనిచేయకపోవడం దురదృష్టకరమన్నారు. వాటిని వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. క్రీడా మైదానంలో కూడా వర్షపు నీరు నిలవడంతో విధ్యార్థులకు కష్టతరం అవుతుందన్నారు.

# ఇష్టానుసారంగా రసాయనిక ఎరువులు వాడొద్దు

## వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి



ముద్దనూరు మేజర్ న్యూస్: పంటలను సాగు చేసే రైతులు తమ పంటలకు ఇష్టానుసారంగా రసాయనిక ఎరువులను వాడొద్దని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఉప్పలూరు గ్రామపంచాయతీ సర్పంచ్ పల్లా గంగయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పశువైద్యాధికారిణి డాక్టర్ హిమబిందు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి రైతులకు పలు సూచనలు, సలహాలను అందించారు. అనంతరం మాట్లాడుతూ ఇష్టానుసారంగా రసాయనిక ఎరువులను వాడవద్దని తెలిపారు. ఆధునిక పద్ధతిని అనుసరించి అధిక దిగుబడును సాధించే పద్ధతులను రైతులకు విశదీకరించారు. ప్రతి సంవత్సరము ఒకే పొలంలో ఒకే పంటను వేసే పద్ధతి కాకుండా పంట మార్పిడి చేయాలన్నారు.అంతర పంటలను సాగు చేస్తే అదనపు ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. విత్తన శుద్ధిని ఎత్తి ఎట్టి పరిస్థితుల్లోనూ మరువ వద్దన్నారు. అనంతరం పశు వైద్యాధికారిణి డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ పాడి పశువుల పెంపకంలో మెలుకుల గురించి తెలిపారు. ముర్రుపాల ఆవశ్యకత గురించి విశదీకరించారు. పశువుల్లో సంభవించే వ్యాధులు వాటి నివారణ పద్ధతుల గురించి రైతులకు సలహాలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికార సిబ్బంది పాల్గొన్నారు.

# 27 న "మన గండికోట" పుస్తకాల పంపిణి

కడప కల్చరల్, మేజర్‌న్యూస్: ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 27న గండికోటలో భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) గండికోటపై 'మన గండికోట' పేరిట రూపొందించిన 10వేల పాకెట్ పుస్తకాలను పంపిణీచేయనుంది. ఇందులో భాగంగా ఇంటాక్ సంస్థ జిల్లా చాప్టర్ కన్వీనర్ లయన్ కె. చిన్నపరెడ్డి ఈ ఉత్సవానికి హాజరుకానున్న ప్రజలకు గండికోట గురించి క్లుప్తంగా సమాచారం అందించేందుకు 34 పేజీల మినీ పాకెట్ బుక్‌లెట్‌ను రూపొందించినారు. 18 ఫోటోలున్న ఈ పుస్తకంలో గండికోటలోని అన్ని ప్రముఖ ప్రాంతాల గురించి, చారిత్రక నిర్మాణాల గురించి ప్రాథమిక సమాచారం అందజేసే వివరాలున్నాయి. ఈ పుస్తకాన్ని పూర్తిగా చదివితే గండికోట గురించి ఓ మోస్తరు అవగాహన కలిగే అవకాశం ఉందని పుస్తక రూపకర్త చిన్నపరెడ్డి తెలిపారు. 27న గండికోటలో జరిగే ప్రపంచ పర్యాటక దినోత్సవ సభలో ఇంటాక్ ప్రచురించే 'మన చరిత' హెరిటేజ్ బులెటిన్‌తో పాటు ఈ మినీ బుక్‌లెట్‌ను అతిథులు ఆవిష్కరిస్తారని తెలిపారు.

# రైతుల కోసమే 'పొలం పిలుస్తోంది'

## వ్యవసాయ అధికారిని శ్రీదేవి

చెన్నూరు, మేజర్‌న్యూస్ : రైతు ప్రయోజనాల కోసమే 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వ్యవసాయ శాఖ ఏడిఏ డి.వి.రమణారెడ్డి అన్నారు. మండలంలోని గుర్రంపాడు,నజీర్ బేగ్ పల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ డి.వి. రమణారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పొలంలో చౌడు ఉండడం వల్ల జింకు లోపం వచ్చే అవకాశం ఉంది గనుక జింక్ సల్ఫేట్ 2 గ్రాములు లీటర్ నీటి కలుపుకొని పిచికారి చేసుకొనవలెనని తెలియజేశారు.వరిలో పాము పొడ తెగులు ఉందని పాము పొడ నివారణకు ప్రొపికానిజోల్ 1 మిల్లి లీటర్ నీటికి లేదా హెక్సా కొనజోల్ 2 మిల్లి లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు తెలియజేశారు.అనంతరం వ్యవసాయ అధికారిని శ్రీదేవి మాట్లాడుతూ వరిలో మొదట 45 రోజులు కలుపు లేకుండా చూసుకోవాలని కలుపు నివారణకు రైతులు సామూహికంగా పొలం గట్లు, కాలువలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.అదేవిధంగా యూరియా అధికంగా వేయటం వలన చీడపీడలు ఎక్కువగా వచ్చి అధిక వర్షాలు అప్పుడు చేను పడిపోతుందని యూరియా మోతాదు తగ్గించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఉద్యాన శాఖ అధికారి జ్యోతిర్మయి మాట్లాడుతూ మామిడి 20 సంవత్సరాలు ఆపైన ఉన్న చెట్లకి కొమ్మ కత్తిరింపులు చేసుకోవాలని దానికి రాయితీ ఉందని తెలిపారు. కూరగాయ విత్తనాలు నారు తెచ్చుకొని సాగు చేస్తున్నవారికి రాయితీ ఇవ్వడం జరుగుతుందని,దోస పంటకు డ్రిప్ వేసుకొని మల్చింగ్ వేసుకున్నట్లయితే వారికి రాయితీ వస్తుందని తెలియజేశారు.పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ యరవు రెడ్డి ఉపాధి హామీలో మినీ గోకులాలు 90% రాయితీతో అందుబాటులో ఉన్నాయని పశువులకు గాలికుంట



టీకాలు వేయించుకోవాలని పశువులలలో పొదుగు వాపు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పశుగ్రాస విత్తనాలు 70% రాయితీతో అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేశారు.మైక్రో ఇరిగేషన్ ఏరియా ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి బోర్లు ఉన్న రైతులు డ్రిప్పు స్ప్రింగ్ కలర్లు రాయితీ మీద పెట్టుకోవచ్చని రైతులకు తెలియజేశారు.డ్రిప్పు 5 ఎకరాలు లోపు ఉన్న రైతులకు 90% సబ్సిడీ 5 కన్నా ఎక్కువ ఎకరాలు ఉన్న రైతులకు 70 శాతం సబ్సిడీ,స్ప్రింక్లర్లు 50% రాయితీ మీద ఇవ్వడం జరుగుతుందని కావలసినవారు రైతు సేవా కేంద్రం పరిధిలో గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకులను కలిసి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. ఏపిసిఎన్ఎఫ్ ప్రకృతి వ్యవసాయం శ్రీనివాసులు జీవామృతం తయారీ విధానం దాని ఉపయోగాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుజ్జంపాడు ఎంపిటిసి జి.గంగులయ్య, వివిఏ నాగ స్వర్ణ,ఏపిసిఎన్ఎఫ్ సిబ్బంది వెంకటయ్య,రమణమ్మ రైతులు పాల్గొన్నారు.

# లింగాల హైస్కూల్‌లో కంటి వెలుగు కార్యక్రమం

లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని ఎగువ లింగాల హైస్కూల్ లో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. హైస్కూల్ హెచ్ఎం ప్రసాద్ మాట్లాడుతూ మానవులకే కాక అన్ని రకాల పశుపక్షాదులకు కూడా కళ్ళు చాలా ప్రధానమైనవని, అందుకే సర్వేంద్రియం నయనం ప్రధానం అంటారని, అటువంటి జ్ఞానేంద్రియమైన కంటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని, ముఖ్యంగా విద్యార్థులు ఆకుకూరలు, కూరగాయలు, క్యారెట్, మాంసం, చేపలు వంటి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా కంటిచూపు మెరుగుపరచుకోవచ్చని, ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతిరోజు కోడిగుడ్డు, చిక్కి వంటి పోషక విలువల గల ఆహారాన్ని అందిస్తున్నారని, దాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా అంధత్వనివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా కంటిపరీక్షలు నిర్వహించడం, అవసరమైన వారికి వైద్య చికిత్సలు, శస్త్ర చికిత్సలు చేయించడం, చూపు తక్కువగా ఉన్న విద్యార్థులకు కంటి అద్దాలు, మందులు ఉచితంగా అందించడం అభినందనీయమని, వారు అన్నారు. హైస్కూల్ లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో నేత్ర



వైద్యనిపుణులు సుధాకర్ రెడ్డి కంటి పరీక్షలు నిర్వహించి , అవసరమైన వారికి మందులు , కంటి అద్దాలు త్వరలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లైండ్ కంట్రోల్ సొసైటీ వైద్యనిపుణులు సుధాకర్ రెడ్డి, లింగాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్. ప్రసాద్, వికలాంగుల విద్యా సహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, లింగాల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివరాం, వైద్య సిబ్బంది ఆదిలక్ష్మి, కుసుమ కుమారి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం జలాశయం నుండి పెన్నా నదికి నీటి విడుదల: ఏ ఈ గౌతంరెడ్డి



జమ్మలమడుగు రూరల్,మేజర్‌న్యూస్: జమ్మలమడుగు తాలూకా మైలవరం నుండి బుధవారం నాడు పదివేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు మైలారం మీ గౌతమ్ రెడ్డి పత్రికముకంగా తెలియజేశారు. ప్రజలు పెన్నానది పరివాహక ప్రాంతంలోకి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. నీటి ప్రవాహం అధికంగా ఉన్నప్పుడు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.

# కందిలో రసం పీల్చే పురుగులను నివారించండి



ముద్దనూరు మేజర్ న్యూస్: కంది పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతిని నివారించేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు.పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు గ్రామ రైతులకు సలహాలు, సూచనలను అందించారు. రసం పీల్చే పురుగుల ఉధృతి నివారణకు తొలి దశలో వేప నూనె 0.5 ఎం.ఎల్ ను ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారిణి డాక్టర్ హిమబిందు, ఉప్పలూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ పల్లా గంగయ్య, రైతులు తదితరులు పాల్గొన్నట్టు తెలిపారు.

# జీబీవీలో అన్ని వసతులు కల్పించాలి

### కేజీబీవీని ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ - విద్యార్థులతో కలిసి భోజనం

### పలు సమస్యలపై ఆరా - సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు





పుల్లంపేట, మేజర్‌న్యూస్: పుల్లంపేట మండలం కస్తూరి బా గాంధీ బాలికల పాఠశాలను బుధవారం రాజంపేట సబ్ కలెక్టర్ వైకొమ్ నదియాదేవి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠ శాల పరిసరాలను పరిశీలించి సమస్యలను అడిగి తెలు సుకున్నారు. అలాగే తరగతి గదిలో విద్యార్థులతో వారి సమస్యలను అడిగి తెలుసు కుని, పాఠశాలలో ఉన్న సమస్యలను, అందుతున్న వసతు లపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థిని లతోపాటు అక్కడే భోజనం చేసి వాళ్ళు సూచనలు సలహాలు అం దించారు. ఈ సంద ర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన కస్తూరిబా గాంధీ పాఠశాలలో మెరుగైన వస తులు ఉండాలని, సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించి విద్యా ర్థినిలకు అన్ని వస్తువులు కల్పించాలని, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ సందర్భంగా తమ పాఠశాలలో క్రీడా మైదానం అభివృద్ధి చేయాలని, అలాగే ప్రహరీ గోడ అసంపూ ర్తిగా ఉన్నందున చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందిస్తూ తగు చర్యలు తీసు కొని సమస్యలు లేకుండా చూడాలని ఆమె ఆదేశించారు. పేద బాలికలు చదువుకునే పాఠశాలలో ఎటువంటి అవకతవకలు జరిగినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, అలాగే విద్యార్థినిల భవిష్యత్తును నిర్ణయించే చదువు పట్ల ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె తెలియజేశారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ఆమె విద్యార్థినిలతో కాసేపు సరదాగా ముచ్చటించి బాగా చదువుకుంటే మంచి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, గొప్ప స్థాయిలో నిలబడవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగ తిరుమల్ రావు పాల్గొన్నారు.

# కూలీరేట్ల పెంపుదల జీవోను విడుదల చేయాలి

### సివిల్ సప్లై పాయింట్ వద్ద హమాలీల నిరసన



మదనపల్లె, మేజర్‌న్యూస్ : సివిల్ సప్లై హమాలీలకు కూలిరేట్లు పెంపుదల చేసి, ఎరియర్స్‌తో కలిసి జీవో విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల డిమాండ్ చేశారు.సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం మదనపల్లి సివిల్ సప్లై పాయింట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలిరేట్ల అగ్రిమెంట్ పెంపుదల జనవరి 01,2024 నుంచి కొత్త కూలీ రేట్లను పెంచి అమలు చేయాల్సిన సివిల్ సప్లయిస్ యాజమాన్యం మరియు రాష్ట్ర ప్రభుత్వం 9 నెలల కావస్తున్నా ఎటువంటి జీవోను విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.సివిల్ సప్లయిస్ యాజమాన్యం మరియు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ మూడు రోజుల పాటు ఆందోళనలు చేపడతామని తెలిపారు.అన్నమయ్య జిల్లాలో ప్రతినెలా జీతాలు చెల్లించడంలో జిల్లా స్థాయి అధికారులు అలసత్వం కారణంగా మొదటి వారంలో జీతాలు అందడం లేదని ఆరోపించారు.రూట్ ఆప్టిమేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు నరసింహులు, అయూబ్, విజయ్ కుమార్, వీరాంజనేయులు, మహమ్మద్ రఫి, మస్తాన్, ముబారక్, జగదీష్, నధీమ్, దిలీప్,ఆనంద తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఇది మంచి ప్రభుత్వం విజయవంతం



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ సచివాలయం నందు బుధవారం ఇది మంచి ప్రభుత్వం జరిగినది ఈ కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి జయసింహ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటినీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో జరిగిన అభివృద్ధి నెరవేర్చిన హామీల గురించి ప్రజలకు వివరించారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఐదు రూపాయలతోనే ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం అయినది అన్నారు ప్రజలకు నిద్ర లేకుండా చేసిన" ల్యాండ్ టైటిల్ యాక్ట్ "ను రద్దుచేసి ప్రజల ఆస్తులను భద్రత కల్పించారు నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులకు భర్తీ చేయడం సంతోషమన్నారు ఇటీవల విజయవాడ నగరంలో వరదల్లో ప్రజలు విలవిలలాడుతున్నప్పుడు పది రోజులు పాటు బస్సులో ఉండి నిద్రాహారాలు మాని ప్రజలను ఓ తండ్రిలా మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాపాడుకున్నారు మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ పెంచిన పింఛన్ల గురించి ప్రజలకు వివరించారు టిడిపి నేత పుత్త రామచంద్రయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు కావడంతో ఇది మంచి ప్రభుత్వము అనే కార్యక్రమం జరుపుకోవడం సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, హౌసింగ్ అధికారి చెన్నయ్య, శివయ్య, శ్రీకర్, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

# ఎమ్మెల్యే జహా చొరవతో మారనున్న జెడ్.పి.హైస్కూల్ రూపురేఖలు

### - పిల్లల మధ్యాహ్న భోజనం కోసం డైనింగ్ హాల్ నిర్మాణం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా దత్తతతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మహర్దశ పడుతోంది.సుమారు రెండు వేల మందికి పైగా విద్యార్థిని,విద్యార్థులు కలిగి ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేయటానికి విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ నేపథ్యంలో పాఠశాలను సందర్శించిన శాసనసభ్యులు వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మరింత మందికి ఈ పాఠశాల ఆదర్శంగా నిలవాలన్న సదుద్దేశంతో దత్తత తీసుకొంటున్నట్లు ప్రకటించారు.మధ్యాహ్న భోజనం అందరు కలసి ఒకేచోట కూర్చొని తినే విధంగా పిల్లల కోసం డైనింగ్ హాలుని నిర్మిస్తామని హామీ ఇచ్చారు.ప్రస్తుతం ఆ హామీని అమలు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా ఏకకాలంలో 800 మందికిపైగా విద్యార్థిని విద్యార్థులు వేరువేరుగా ఒకేచోట కలిసి కూర్చొని భోజనం చేసేవిధంగా డైనింగ్ హాల్ నిర్మాణం రూపు దాల్చుతోంది.ప్రస్తుతం పునాదులు పూర్తి చేసి పిల్లర్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయిని కాంట్రాక్టర్ పులగంటి మల్లికార్జున స్పష్టం చేశారు.డైనింగ్ హాల్ నిర్మాణ పనులను పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుబ్బారెడ్డి పర్యవేక్షిస్తున్నారు.శరవేగంగా పనులను పూర్తిచేసే విధంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నాణ్యతలో రాజీపడకుండా పనులు కొనసాగిస్తున్నట్లు కాంట్రాక్టర్ చెప్పారు.త్వరలోనే పునాది లోపల మట్టితో కప్పి గోడల నిర్మాణం మొదలుపెట్టి పూర్తిస్థాయిలో నాణ్యతకు పెద్దపీట వేస్తూ పనులను పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఆహ్లాదకరంగా ఆరోగ్యకరమైన వాతావరణంలో భోజనం చేయటానికి డైనింగ్ హాల్ నిర్మాణం చేయడం పట్ల విద్యార్థులు ఉపాధ్యాయుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు అందరు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ హితం కోసం ఎమ్మెల్యే చూపుతున్న చొరవ పట్ల తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్మాణ పనులపై చూపుతున్న శ్రద్ధకు అనూహ్య స్పందన లభిస్తుంది.ఈ కార్యక్రమంలో పూలకుంట్ల హరిబాబు పాల్గొన్నారు.

# ఏపీ సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ డైరెక్టరుగా ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్

### శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు,కార్యకర్తలు





బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ డైరెక్టరుగా అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లె నియోజకవర్గం, బి.కొత్తకోట పట్టణానికి చెందిన ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీకి నిస్వార్ధంగా పనిచేసి,పార్టీ అప్పగించిన వివిధ రకాల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించినందులకు,ఆమె సేవలకుగాను పార్టీ అధిష్టానం ఈ పదవిని అప్పగించింది.ఈ సందర్భంగా బుధవారం ఫర్వీన్ తాజ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిగా పనిచేస్తున్న తనపై ఎంతో నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ మంత్రి నారా లోకేష్,రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులకు,ఇందుకు సహకరించిన స్థానిక నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని,సివిల్ సప్లయ్స్ నందు ప్రజలకు చేసే అవకాశం లభించిండం ఆనందంగా ఉందన్నారు.ఈ నేపథ్యంలో స్టేట్ సివిల్ సప్లయ్స్ డైరెక్టరుగా నియమితులైన ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్‌కు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# సూపర్ సిక్స్ అమలులో చంద్రబాబు ప్రభుత్వం సూపర్ ఫ్లాప్

## కాంగ్రెస్ నేతలు తులసిరెడ్డి, యన్.డి. విజయజ్యోతి

కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలులో సూపర్ ఫ్లాప్ అయ్యిందని ఎన్డీయే కూటమి ప్రభుత్వం టిడిపి పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డినట్టు అయిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ఎద్దేవా చేశారు ఈ వందరోజుల చంద్రబాబు ప్రభుత్వం పూర్తి వైఫల్యానికి నిరసనగా ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు కడప కలెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పళ్లాలు, గరిటలతో శబ్దం చేస్తూ "థాలీ భజావో" నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి అధ్యక్షత వహించారు ఈసందర్భం గా తులసి రెడ్డి, విజయ జ్యోతిలు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు చంద్రబాబు అనేక అపద్దపు హామీలు ఇచ్చి నేడు వాటిని తుంగలో తొక్కారని మండిపడ్డారు అంతే కాకుండా రాష్ట్రాన్ని మాఫియా రాజ్యంగా తయారు చేశారని ఆరోపించారు. అప్పులు, అరాచకం,అవినీతి,మద్య,జూద,డ్రగ్,గంజాయి ఆంధ్రప్రదేశ్ గా మార్చారన్నారు చంద్ర బాబు సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని,లేకపోతే జగన్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. యువతకు సంబంధించి నిరుద్యోగ భృతి హామీ, విద్యార్థులకు తల్లికి వందనం,రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల సరఫరా, 19 నుంచి 59 సంవత్సరాల మహిళలకు నెలకు రు 1500 ఆర్థిక సాయం,బిసి,యస్సీ,ఎస్టీ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే ఫించన్ హామీలు అమలు చేయలేదని ఇక చేస్తారో లేదో తెలీడం లేదన్నారు జగన్ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు టిడిపి కూటమి ఇచ్చిన సూపర్ 6 హామీల వల్ల టిడిపి కూటమి ఘన విజయం సాధించిందన్నారు. అధికారం లోకి వచ్చి 103 రోజులు అయినప్పటికీ సామాజిక ఫించన్ల



పెంపు తప్ప మిగతా 5 హామీలు అమలు చేయక పోవడం శోచనీయమన్నారు చంద్రబాబు యువతను, విద్యార్థులను, రైతులను, మహిళలను, బిసి, యస్సీ, ఎస్టీ, ముస్లింలను నమ్మించి మోసగించిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కడప నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీఖాన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుమంత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి జకరయ్య, ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలాఉద్దీన్, వెన్నపూస మధు రెడ్డి, మూలంరెడ్డి దృవకుమార్ రెడ్డి, పాముల బ్రహ్మానంద రెడ్డి, ఇర్ఫాన్, చెప్పలి పుల్లయ్య, శ్యామలమ్మ, వెంకటరమణ, మల్లెం విజయ భాస్కర్, సుశీల్ కుమార్, హరి ప్రసాద్, కదిరి ప్రసాద్ గౌడ్, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు నియోజకవర్గ యువజన అధ్యక్షులు మెరువ వంశీ యాదవ్, గంధం సునీల్ కుమార్, అన్వర్, మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, హమీద్, కమల్, రహమ్మతుల్లా ఖాన్, నసీర్, అబిద్, బాబ్జీ, గంగయ్య, సుబ్బారెడ్డి, హాబీబుల్ల, అరుణ్ కుమార్, విక్కీ, పి.డి. సంజయ్ కాంత,ఉత్తన్న,మా ష్,నాగరాజు, వినయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన

## ఆర్డీఓ- కమిషనర్



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందులమున్సిపల్ కమిషనర్ రాముడు, ఆర్.డి.ఓ. వెంకటేశ్వర్లుతో కలిసి స్థానిక నగరి గుట్ట నందు స్వచ్ఛత హి సేవ 2024,కార్యక్రమం నిర్వహిస్తూ పచ్చదనం పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు.స్వచ్ఛ పులివెందులకు ప్రతి ఒక్కరూ పురపాలక సంఘానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది నగరిగుట్ట ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరు పొలంలో పిలుస్తుంది కార్యక్రమం



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు మండలం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం శెట్టి వారి పల్లి కేశలింగయ్య పల్లి గ్రామాలలో నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త వీరయ్య సారు కడప నుండి మరియు శాస్త్రవేత్తబాలకృష్ణ కె.వి.కె వనిపెంట నుండి ఏ డి ఏ కృష్ణమూర్తిగారు పాల్గొని పసుపు అరటి మరియు ఉల్లి ఉద్యాన పంటల పైన మినుమువరి పంటల యాజమాన్యం పై వీరయ్య సార్ మాట్లాడుతూ మినుములో 104రకాలు మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు స్పైనటోరం ఎకరాకు పిచికారి చేసి నివారించుకోవాలి పసుపులో దుంప కుళ్ళు నివారణకు రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అరటిలో సిగటోక ఆకుమచ్చ నివారణకు అజాక్సిస్ట్రోబిన్18.2 ప్లస్ డైఫండ్ కొనజోల్ పిచికారి చేయాలి ఏడిఏ కృష్ణమూర్తి మాట్లాడుతూ రైతులందరూ సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడి సాధించాలని పొలం పిలుస్తుంది ముఖ్య ఉద్దేశంగా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పి ప్రసన్న ఉద్యాన శాఖ అధికారి రామకృష్ణ , బేబీ గ్రామ వ్యవసాయ సహాయకులుమరియు రైతులు పాల్గొన్నారు.

# సాగైనా పంటలకు ఇబ్బందులు లేనట్లే...!

## అల్పపీడన ద్రోణితోకురుస్తున్న వర్షాలు

రాజుపాళెం, మేజర్‌న్యూస్: ఈ ప్రాంతంలో అల్పపీడన ద్రోణిప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి. గత రాత్రి కురిసిన వర్షం బుధవారం మండలంలో 65.0 మిమి వరుసపాతంగా నమోదయింది. ప్రస్తుతం సాగులో ఉన్న పత్తి,మినుము, కంది,జొన్న, వరి పంటలకు ఇబ్బంది లేకుండా ఉంది. అక్కడక్కడ మొక్కజొన్న పంట కూడా సాగులో ఉంది. గత రెండు మూడు రోజులుగా ఓమోస్తారుగా వర్షపాతం నమోదు అవుతోంది. వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతంగానికి కురుస్తున్న వర్షంతో ఇబ్బంది లేకుండా ఉంది. లోతట్టుగా ఉన్న పంటపొలాల్లోని మినుముపంట నీట మునిగింది ఇంకా ఎక్కువ వర్షపాతం నమోదు అయితే పంట దెబ్బతినే అవకాశాలు కనిపిస్తున్నాయి అల్పపీడన ద్రోణి ప్రభావంతో మండలంలో ఒక ప్రాంతంలో ఎక్కువ మరో ప్రాంతంలో తక్కువగాను వర్షపాతం నమోదు అయింది. నైరుతి రుతుపవనాలు నిష్క్రమించిరబీ పంట సాగుకు మరో పది రోజుల్లో ఈశాన్య రుతుపవనాలు వచ్చే అవకాశం



ఉందని వాతావరణ నిపుణులు చెప్తున్నారు.ఈ ప్రాంతంలో రబీ పంట సాగులో జిల్లాలోనే ఈ ప్రాంతంలో విస్తారంగా శనగ పంట ను సాగు చేస్తారు అక్టోబర్ నెలలో మధ్యలో గాని ఆ తర్వాత శనగ పంట సాగు అయ్యే అవకాశం ఉంది

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

## ఏపీజీబీ ఆర్ఎం శ్రీనివాస ప్రసాద్




పులివెందుల రురల్, మేజర్‌న్యూస్ : పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ శ్రీనివాస ప్రసాద్ పేర్కొన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన స్థానిక వైవిఎమ్ ఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం వల్ల బహుళ ప్రయోజనాలు సిద్ధిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలన్నారు. కనీసము మూడు లేదా నాలుగు సంవత్సరాల పాటు వాటిని కంటికి రెప్పలా కాపాడుకుంటే అవి వృక్షాలుగా అవతరిస్తాయన్నారు. వృక్ష సంపద పుష్కలంగా ఉంటే వర్షాలు కూడా బాగా వస్తాయని, తద్వారా వ్యవసాయ ఉత్పత్తులు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. దీనివల్ల రైతులకు కూడా బహుళ ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. అంతే కాకుండా భావితరాల వారికి పచ్చదనంతో పాటు ఆహ్లాదకర వాతావరణ అందించిన వారమవుతామన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఏపీజీబీ బ్రాంచ్ కార్యాలయంలో ఇరువురు పారిశుద్ధ్య మహిళా కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకట గణేష్, సీనియర్ మేనేజర్ రాజేష్ (మెయిన్ బ్రాంచి), అసిస్టెంట్ మేనేజర్లు ప్రసాద్, కిరణ్ కుమార్ (ఎస్ ఆర్ కె ), ఉమామహేశ్వరి, రోహిణి కుమారి, ఫీల్డ్ ఆఫీసర్లు కిషోర్ కుమార్ రెడ్డి, శశిధర్, క్యాషియర్లు జ్యోతి, వెంకట చలపతి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# చెకుముకి పరీక్ష విజయవంతం

## జెవివి నాయకులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్సు ప్రతిభా పరీక్షను విజయ వంతంగా నిర్వహించినట్లు ఆ సంస్థ నాయకులు ఖాసీం వల్లి, చంద్ర శేఖర ఆచారి, గఫార్, ఇన్నయ్య, దాదా పీర్ తెలిపారు. బుధవారం పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన మండలాలలో సుమారు రెండువేల మంది విద్యార్థులకు ఈ పరీక్షను నిర్వహించినట్లు వారు తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించేందుకు, సైన్సు పట్ల ఆసక్తిని పెంచుటకు ఈ పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారని వారు తెలిపారు. 8, 9,10 తరగతుల విద్యార్థులు పాల్గొన్న ఈ పరీక్షలలో విజేతలైన వారికి అక్టోబర్ ఒకటో తేదీన మండల స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ పరీక్షల విజయవంతానికి సహకరించిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు, సైన్సు ఉపాధ్యాయులకు వారు ధన్యవాదాలు తెలిపారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత రితికకు సన్మానం



జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: మరియా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అగస్టిన్ రాజ్ మాట్లాడుతూ జమ్మలమడుగులోని సెయింట్ మేరీస్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న రితిక వైజాగ్‌లో కుట్లు అల్లికల పై గిన్నిస్ బుక్ అఫ్ ట్రేడ్ అల్లికలల్లో గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్ రివ్యూ జరిగింది అందులో 400 మంది పాల్గొనగ ఐదు మందిలో ప్రథమంగా నిలవటం ఎంతో గొప్ప విషయం అన్నారు మరియా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రితిక ను అభినధించి ఆమెకు ఒక మెమోట్టో నగదు బహుకరిచటం జరిగింది విద్యార్థులు చదులోనే కదా క్రీడా రంగంలోనూ రానించాలని మరియా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా జి ఏ ఆగష్టిన్ రాజ్ విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో టస్ట్ సభ్యులు కేసీ పాముపేటి, మంచాల పుష్పరాజు మంచాల సాల్మన్, జగదీష్, అనిల్, మురళి పాల్గొన్నారు.

# తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి



ఒంటిమిట్ట. మేజర్‌న్యూస్ : తెలుగుదేశం ప్రభుత్వంలో ఆంధ్ర ప్రదేశ్ ఎంతో పురోభివృద్ధి సాధిస్తుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి. జగన్మోహన్ రాజు ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో బుధవారం ఆయన ఒంటిమిట్ట మండలంలో పర్యటిస్తూ ప్రజలతో అన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పరిపాలనలో ఆంధ్ర ప్రజలు ఆర్థిక సామాజిక రంగాల్లో ముందంజలో ఉంటారని ఇది మంచి ప్రభుత్వమని ప్రచారంలో ప్రజలకు తెలపడం జరిగింది. ఆర్థిక సంక్షోభంలోనూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో దుర్మార్గము, అరాచకం రాజ్యమేలిందని ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వంలో అటువంటి వాటికి తావుండదని కేవలం సంక్షేమము అభివృద్ధి మాత్రమే ఉంటుందన్నారు. వచ్చే ఆరు నెలల్లో సూపర్ సిక్స్ పథకాలన్నీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. వాలంటరీ వ్యవస్థ పని లేకుండా పెన్షన్లను ప్రజలకు ప్రభుత్వం అందించిందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలను రాష్ట్ర ప్రజలకు అందించే విధంగా భారతదేశ ప్రభుత్వం ముందుకు పోతున్నారు. వందరోజుల సమయంలో తెలుగుదేశం ప్రభుత్వము ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాల గురించి నాయకులు కార్యకర్తలు మండల ప్రజలకు ఇంటింటి ప్రచారంగా వివరించాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమర. వెంకట నరసయ్య, రామదాసు, మామిళ్ళ. ఈశ్వరయ్య, డాక్టర్ శివకుమార్, మోదుగుల, నరసింహులు, గురువయ్య, హరినాథ్ రెడ్డి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను పెంచేందుకే జెవివి చెకుముకి టాలెంట్ టెస్టులు

### జెవివి జిల్లాగౌరవాధ్యక్షులు హరింద్రనాథ్ శర్మ




మదనపల్లె, మేజర్‌న్యూస్ : విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంచేందుకు జనవిజ్ఞానవేదిక (జెవివి)నిర్వహిస్తున్న చెకుముకి టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని జెవివి అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షులు తెలకపల్లి హరింద్రనాథ్ శర్మ,యన్.చంద్రలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులను స్థానిక జెడ్పీ హైస్కూల్ నందు ప్రారంభించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న చెకుముకి టాలెంట్ టెస్టుల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనుచున్నారన్నారు.ఈ కార్యక్రమంను 34 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నామని చెప్పారు.మదనపల్లి డివిజన్ లోదాదాపు 6 వేలమంది విద్యార్థులు అన్ని మండలాల్లో పాల్గొన్నారన్నారు.అంతేకాకుండా దీనిద్వారా విద్యార్థులకు సైన్సు పట్ల విశ్వాసం పెంచడంతోపాటు మూఢవిశ్వాసాలకు దూరంగా ఉండటం,మూడాచారాలను నమ్మకోవడం వంటి వాటితోపాటు శాస్త్రీయ దృక్పథంతో ముందుకు వెళ్లేందుకు తాము కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమాన్ని జెవివి జిల్లా అధ్యక్షులు ప్రభుచరణ్,ఉపాధ్యక్షులు జయచంద్ర, కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి,వెంకటరమణలు కృషి చేశారన్నారు.సహకరించిన సైన్స్ ఉపాధ్యాయులకు,సహకరించిన సైన్స్ ఫోరమ్ నాయకులు భాస్కరన్, శాస్త్రిలకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాలి రవీంద్ర, పుణ్యవతి,శ్రీనివాసులు రెడ్డి, వరప్రసాద్, విజయలక్ష్మి, అరుణ, భూదేవి,ముబారక్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లెలో ఇది మంచి ప్రభుత్వంకు విశేష స్పందన



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె మండల కేంద్రంలో బుధవారం టిడిపి నాయకులు నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఉదయం మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడు రామాంజులు ఆధ్వర్యంలో సిద్దారెడ్డిగారి పల్లి, క్రాస్ రోడ్, కృష్ణా నగర్, మెయిన్ బజార్, పెద్దమండెం రోడ్డు లలో ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అంటించి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను పంచిపెట్టారు. ప్రజలు 100 రోజుల పాలనలో చంద్రబాబు పరిపాలన ప్రజారంజకంగా ఉన్నట్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రామచంద్ర, బాలకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, గోపి దిన్ని యువనేత భాస్కర్, గంగుల రెడ్డి, సినిమా రెడ్డప్ప, నరేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోమేటిక్ రోబో డిజైన్ పై విద్యార్థులకు అవగాహన




రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ : అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేటలో బుధవారం ఈసిఈ విభాగం ఆధ్వర్యంలో బిటెక్ ఈసిఈ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ వికాష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, టెక్నోట్రాన్ ప్రైవేటు లిమిటెడ్, హైదరాబాదు వారి బృందంవారు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండస్ట్రీ అప్లికేషన్ లో ఆటోమేటిక్ రోబోను ఎలా ఉపయోగించాలి, డిజైన్ చేసే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ వర్క్ షాప్ లోఆటోమేషన్, రోబోటిక్స్ టెక్నాలజీ కి సంబంధించిన పలు కీలక అంశాలు గురించి వివరించారు. ముఖ్యంగా అసెంబ్లీ లాంగ్వేజీ ప్రోగ్రామ్ లను, ఆటోమేటిక్ ఫంక్షన్ లను, కంట్రోలింగ్ యొక్క పరికరాలను క్లుప్తంగా వివరించారు. పరికరాలపైన ప్రయోగాత్మకంగా, రియల్ టైమ్ డెమోలు ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే జావా మరియు పైథాన్ వంటి ప్రోగ్రామ్ బాషలలో ఆటోమేషన్ కోడ్ రాయడంపై విద్యార్థులకు నేర్పించారు. రోబోట్ ఫ్రేమ్‌వర్క్ యొక్క అధునాతన సాంకేతికత??సాంకేతికతలు మరియు వ్యూహాలతో బాగా ప్రావీణ్యం కలిగి ఉండాలన్నారు. మొబైల్ అప్లికేషన్‌లు మరియు వెబ్‌సైట్‌ల యొక్క అనేక ప్లాట్‌ఫారమ్‌లలో ఆటోమేటిక్ టెస్టింగ్‌ను రూపొందించడంలో రోబోటెక్స్ ను ఉపయోగించారన్నారు. రోబోటెక్స్ టెక్నాలజీ ఆబ్జెక్ట్ మోడల్‌ను పొందుపరిచే నైపుణ్యాన్ని అందిస్తుందన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి వర్క్ షాప్ లలో పాల్గొనడం వలన వారిలోని సృజనాత్మకతను వెలికితీయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ నాగరాజు, టెక్నికల్ కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఫహిముద్దీన్, డాక్టర్ జె చిన్నబాబు, డాక్టర్ సి వెంకటేష్, కార్యక్రమ కో–ఆర్డినేటర్లు డాక్టర్ ఎస్ కరిముల్లా, ఎల్ శివయామిని, పి హరి ఓబులేశు, డాక్టర్ ఎస్ ఫయాజ్ బేగమ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ డిమాండ్




మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్: సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టోతో అధికారంలోకి వచ్చిన ఎన్డిఏ కూటమి ప్రభుత్వం వాగ్దానాలను మరచిపోయి నిద్రావస్థలో ఉందని కాంగ్రెస్ పార్టీ నిరసన తెలిపింది.ఇందులో భాగంగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని నిద్ర లేపడానికి కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా,రాయచోటిలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట థాలి బజావో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినది.ఈ కార్యక్రమానికి మదనపల్లి నియోజకవర్గం నాయకులు షేక్ రెడ్డి సాహెబ్,జనరల్ సెక్రటరీ షేక్ అల్లా బకాష్,రైల్వే కోడూరు ఇంచార్జి గోశాలదేవి,ఎస్.సి సెల్.సెక్రటరీ ఎన్.కె.శాంతయ్య, చెన్న కృష్ణ, దర్బార్,అమీర్,ఖాదర్ ఖాన్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ఎపిసిసి అధ్యక్షురాలు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ థాలి బజావో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.అనేక వాగ్దానాలు చేసి అత్యధిక మెజారిటీతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా తుంగలో తొక్కిందని ఆరోపించారు.వాగ్దానాలు అమల్లో కాలయాపన చేయకుండా ఎప్పటికి వాటిని అమలు చెయడం మొదలు పెడతారని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం వంద రోజులు పాలన కొనసాగిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంపైన మండిపడ్డారు.ప్రభుత్వం మంచిదా కాదా అని చెప్పాల్సింది ప్రజలని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నమ్మి ప్రజలు ఓట్లు వేశారని ఆ వాగ్దానాలు అమలు చేసి హామీలు నెరవేర్చాలని,అప్పుడే ప్రజలు ఇది మంచి ప్రభుత్వం అని విశ్వసిస్తారని హితవు పలికారు.గత వైకాపా ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కూటమి ప్రభుత్వం అనుసరిస్తోందని పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో డబ్బులు పెడితే ఇసుక దొరికే పరిస్థితి ఉంటే ప్రస్తుతం ఉచిత ఇసుక పాలసీతో ఎక్కడ ఇసుక దొరకని పరిస్థితి నెలకొందన్నారు.ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో ఎన్డీఏ కూటమి విఫలం

### కాంగ్రెస్ కమిటీ శ్రేణుల నిరసన




రాయచోటి, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని కోరుతూ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు,అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ముందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 'ధాలి బజావో' నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన నూరు రోజులు దాటిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పూర్తి గా విఫలమైందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అంటూ గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో కరపత్రాలు పంచి పెట్టి,ప్రజలకు మాయ మాటలు చెప్పి, అధికారాన్ని చేపట్టాక టిడిపి, జనసేన, బిజెపి అగ్రనాయకులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్ తో పాటు కాంగ్రెస్ ముఖ్య నేతలు, మదనపల్లి పట్టణ అధ్యక్షుడు రెడ్డి సాహెబ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ శాంతయ్య, డిసిసి మహిళా అధ్యక్షురాలు గోసాల దేవి, డిసిసి చీఫ్ సెక్రటరీఅమీర్‌లు ప్రసంగించారు. ఈ నిరసన కార్యక్రమంలో కిసాన్ జిల్లా అధ్యక్షుడు రాయచోటి చెన్న కృష్ణ, సేవాదళ్ అధ్యక్షుడు అమీర్ భాష, దర్బార్, మహమ్మద్ అలీ ఖాన్, మహ్మద్ రఫీక్, సద్దాం, నాయబ్ సాబ్, షఫీ, రవి, శివకృష్ణ, వెంకటాద్రి, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం ప్రజలకు అందించాలి

### మున్సిపల్ కమిషనర్ రాముడు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు బుధవారం ఉదయం అన్నా క్యాంటీన్ ను తనిఖీ చేశారు. వాటిలో భాగంగా అన్నా క్యాంటీన్ నందు పరిశుభ్రత పాటించాలని మరియు ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలని క్యాంటీన్ నిర్వాహకులకు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో అన్న క్యాంటీన్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం

### అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు పట్టణంలో దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని బుధవారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సభా అధ్యక్షుడు సూరిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు మరియు పురప్రజలు విరివిగా పాల్గోని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. దసరా ఉత్సవాల పుస్తతకావిష్కరణ చేసి ఉత్సవాలు అక్టోబర్ 3వ తేదీ నుండి 13వ తేదీ వరకు నిర్వహిస్తామని అనంతరం వసంతోత్సవం, పాన్పుసేవతో ముగుస్తాయన్నారు. ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండాకమిటి సభ్యులు, నిర్వాహులు భక్తులకు అందుబాటులో ఉంటారన్నారు.

## గర్భిణీ స్త్రీలకు చీరలు పండ్లు పంపిణీ

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం, ఎర్రబెల్లి గ్రామం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రం లో గర్భిణీ స్త్రీలకు చీరలు, పండ్లు మరియు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వాటిలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో పండ్లతో ఏర్పాటుచేసిన పలు చిత్రాలను తిలకించి గర్భిణీ స్త్రీలకు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి చేతుల మీదుగా చీరలు పండ్లు పంపిణీ చేస్తూ గర్భవతి సమయాలలో పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రెగ్నెన్సీ సమయాలలో అన్ని రకాల పండ్లు తినవచ్చునని ఇందులో ముఖ్యంగా ఆపిల్ దానిమ్మ నారంజీ ద్రాక్ష పుచ్చకాయ కివి పండ్లు వంటివి తీసుకోవచ్చునని ఇవన్నీ రోజువారీగా తీసుకోవడం వలన తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని అంగన్వాడి కేంద్రం వద్దకు వచ్చినటువంటి గర్భవతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్ర సిబ్బంది గ్రామ ప్రజలు గర్భవతులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అందరికీ సంక్షేమ పథకాలు అందాలనదే ప్రభుత్వ ధ్యేయం



కమలాపురం, మేజర్‌న్యూస్ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనదే ముఖ్య ఉద్దేశమని మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు టిడిపి నాయకులు రవీంద్రారెడ్డి చిన్ని తెలిపారు బుధవారం కమలాపురం మండలం, పెద్ద చెప్పలి గ్రామపంచాయతీ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ తో 16437 టీచర్ పోస్టుల భర్తీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఇది నిరుద్యోగ యువతకు మంచి అవకాశం అన్నారు. వృద్ధాప్య పింఛన్లు ఒకేసారి 1000 రూపాయలు పెంచడం పెంచి ఇవ్వడం అవ్వ తాతల ముఖంలో ఆనందం చూశామన్నారు. అదేవిధంగా ప్రతినెలా ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నందున ఘనత చంద్రబాబు నాయుడు అన్నారు .ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించి, పేదల కోసం ఐదు రూపాయలతోనే అన్నా క్యాంటీన్లు పెట్టడం అభినందనీయమన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడం కోసం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు, ఈ వంద రోజుల్లో ప్రజలు మెచ్చిన ఈ ముఖ్యమైన కార్యక్రమాలు చేయడం వల్ల ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి,సుబాషిని సచివాలయ పంచాయతీ సెక్రెటరీల స్వర్ణ లతా రెడ్డి వెటర్నరీ డాక్టర్ శివ జ్యోతి వీఆర్వో, వెల్ఫేర్, డిజిటల్,సెక్రటరీ, ఏఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్తలు టిడిపి నాయకులు హనీఫ్ ఖాన్, సుధాకర్, రమణయ్య, జయ చంద్ర, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై ఇనుప రాడ్లతో దాడి



పులివెందుల క్రైమ్, మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు రాజారెడ్డి కాలనీ సమీపంలో రామాంజనేయులు అనే వ్యక్తిపై ఇద్దరు వ్యక్తులు ఇనుప రాడ్లతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల వివరాల మేరకు బుధవారం రామాంజనేయ వ్యక్తి పట్నంలోని రాజారెడ్డి కాలనీ సమీపంలో నివాసం ఉంటున్న లక్ష్మీతో వివాహేతర సంబంధం ఉన్నదేమో అనుమానంతో లక్ష్మి కొడుకులు సందీప్,శివ నాగేంద్రలు రామాంజనేయులతో ఘర్షణ పడ్డారు, అక్కడే ఉన్న రాడ్లు తీసుకుని రామాంజనేయులు తలపై బలంగా కొట్టడంతో రోడ్డుపై రామాంజనేయులు రక్త గాయాలతో పడిపోయారు. వెంటనే అక్కడున్న వారు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కడప రిమ్స్ కు తరలించారు. ఈ సంఘటన సంబంధించి పోలీసులు సంఘటన ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు.

## మంచి ప్రభుత్వానికి మంచి రోజులు

### సాయి వికాస్ రెడ్డి

రైల్వేకోడూరు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు మంచి ప్రభుత్వానికి మంచి పనిచేస్తున్నారని రైల్వేకోడూరు రాష్ట్ర తెలుగు యువత నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం కోసం నిరంతరం పరితపించే నాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఇటీవల ప్రజల్లోకి తీసుకెళుతున్న మంచి ప్రభుత్వం రోజులు కార్యక్రమాన్ని ఐదు మండలాలలో చక్కటి ప్రజాదరణ లభిస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ప్రతి పనిని ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇన్చార్జ్ ముక్క రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ల ఆధ్వర్యంలో ఎన్నో కోట్లాది రూపాయలు వెచ్చించి పనులను వేగవంతంగా చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం ప్రజల అభిమానాన్ని ఎంతో సంపాదించుకుంటుందని ఆయన అన్నారు. ఎన్నికలలో పోరాటం మాదిరి వైసిపిని ఓడించి ప్రజా మద్దతు పొందామని వికాస్ రెడ్డి అన్నారు. దళిత బడుగు బలహీన వర్గాలు మైనార్టీలు అందరినీ ఏకత్రాటిపై తెచ్చి ప్రభుత్వాన్ని విజయవంతంగా చేజిక్కించుకొని ప్రజా సూపరి పాలనకు శ్రీకారం చుట్టామని ఆయన అన్నారు.

## వై కోట పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: వైకోట మరియు బాలిరెడ్డి పల్లె గ్రామాల నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి మల్లిక గారు మాట్లాడుతూ అల్టి పసుపు బొప్పాయి తోటలను సందర్శించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది అంతేకాకుండా రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తెలిపారు భూసార పరీక్షలు చేయించుకోవాలని వాటికి అనుగుణంగా రైతులు సేవా కేంద్రం నుండి ఎరువులు కొనుగోలు చేసి వినియోగించుకోవాలన్నారు మండల పశువుల శాఖ అధికారి దుర్గా గారు మాట్లాడుతూ టిఎంఆర్ 40 శాతం సబ్సిడీతో టన్ను 6,500 సరఫరా చేస్తామని తెలిపారు అదే విధంగా చాప్ కట్టర్ 40 శాతం సబ్సిడీతో 20382 రూపాయలుఇస్తామని పీకే సీసీ పశు కిసాన్ కార్డు గురించి వివరించారు హార్టికల్చర్ భాస్కర్ సార్ ఆఫీసర్ మాట్లాడుతూ ఎం ఐ డి హెచ్ మరియు ఆర్కే వీ వై ద్వారా ఉద్యాన రైతులకు అందిస్తున్న పలు రకాల రాయి తేలను రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి మల్లిక ఆర్టికల్చర్ ఆఫీసర్ భాస్కర్ పశువైద్యాధికారి దుర్గా ఆర్టికల్చర్ అసిస్టెంట్ యశ్వంత్ మరియు రామయ్య వెంటనే అసిస్టెంట్ కళ్యాణి మరియు హరిత మరియు ప్రకృతి వ్యవసాయం చేసే సిబ్బంది బీజామృతము ఘన ద్రవ జీవామృతం గురించి మాట్లాడడం జరిగినదిఎంసీపి బుల్లయ్య ఐ సి ఆర్ పి లు రత్నమ్మ గురువులు హాజరడం జరిగినది

## అభివృద్ధి ,సంక్షేమం టిడిపి తోనే సాధ్యం



పెనగలూరు, మేజర్‌న్యూస్ : సంక్షోభంలోనూ సంక్షేమమే అంటున్న రైల్వే కోడూర్ నియోజకవర్గ నేతలు మండలంలోని ఎంపీడీవో కార్యాలయ సమీపంలో సెప్టెంబర్ 25 బుధవారం సంక్షోభంలోనూ సంక్షేమమే కావున మనదే మంచి ప్రభుత్వం అంటూ కార్యక్రమాన్ని రైల్వే కోడూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ముక్క రూపానంద రెడ్డి గారు మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ గారు ప్రసంగాన్ని కొనసాగించారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతభత్యాలు అందించే భాగంలో విఫలమయ్యారని కానీ మన ప్రభుత్వంలో ఒకటవ తారీఖునే ప్రభుత్వ ఉద్యోగస్తులందరికి జీతభత్యాలు అందిస్తున్నామని అంతేకాకుండా పెన్షనర్లకు కూడా లబ్ధి చేకూరుస్తున్నామని తెలియజేశారు. మరియు గర్భిణీ స్త్రీలకు సీమంతంలో భాగంగా పసుపు కుంకుమ కింద 14 మంది గర్భిణీ స్త్రీలకు ముక్కారూపానంద రెడ్డి గారు 5000 రూపాయలు చొప్పున 75000 అందించారు. మరియు ప్రజల సమస్యలను నిర్మూలించే భాగంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ గారు వినతి పత్రాలను అందుకుని ప్రజల సంక్షేమమే ముఖ్యమంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ యువ నాయకులు గొబ్బూరి హరికృష్ణ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కళాచంద్ర, కట్టా వారి పల్లి మాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు, అడ్వకేట్ ధనుంజయ నాయుడు, అడ్వకేట్ రెడ్డయ్య ,రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ,డ్వాక్రా మహిళలు, మిగిలిన ఎన్డీఏ ముఖ్య నాయకులు కార్యకర్తలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు వచ్చిన అందరికీ కూడా భోజన వసతులు కల్పించారు.

# ఈసీహెచ్ఎస్ పాలిక్లినిక్ కడపలో వైద్య శిబిరం



కడప, మేజర్‌న్యూస్ : సైనికులు, మాజీ సైనికులు, వీర నారీమనుల కోసం ఈసీహెచ్ఎస్ పాలిక్లినిక్ కడపలో వైద్య శిబిరం నిర్వహించడము జరిగినది. ఈ సమావేశానికి హెడ్ క్వార్టర్ తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్ సబ్ ఏరియాకు చెందిన కల్నల్ ప్రదీప్ సింగ్ సాబ్, సైనిక సంక్షేమ బోర్డు ఆఫీసర్ కడప రఘురామయ, ఓఐసి ఇ సి హెచ్ స్ కర్నల్ మెహతా సాబ్, సైనిక సంక్షేమ బోర్డు ఆఫీసు స్టాపు, ఇ సి హెచ్ స్ స్టాపు మరియు మాజీ సైనికులు మరియు వీర నారీమనులు పాల్గొన్నారు. డిఫెన్స్, ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ తరుపున వినతి పత్రం సమర్పించాము. ఈ సమావేశానికి హాజరైన గౌరవ అధ్యక్షుడు నారాయణ రెడ్డికి, అధ్యక్షుడు బాల వీరా రెడ్డి గారికి, మెంబర్స్ నరసింహులు, సుమిత్రా సహదేవ రెడ్డి, గోవింద రెడ్డికి, రమణయ్య, శివా రెడ్డి, షరీఫ్, శ్రీనివాసులు, వెంకట ససుబ్బారెడ్డి మరియు ఇతర మన సంఘం తరపున పాల్గొన్న మాజీ సైనికులందరికి సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము.

# మహిళా సిబ్బందికి, కుటుంబసభ్యలకు కొనసాగుతున్న క్యాన్సర్ పరీక్షలు

## నేటితో ముగియనున్న క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు - స్క్రీనింగ్ పరీక్షలుసద్వినియోగం చేసుకోవాలి

కడప క్రైమ్ మేజర్ న్యూస్ : పోలీస్ శాఖలోని మహిళా సిబ్బంది, వారి కుటుంబాల్లోని మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు రెండో రోజు నగరంలోని ఉమేష్ చంద్ర కల్యాణమండపంలో కొనసాగాయి. పోలీస్ సంక్షేమంలో భాగంగా జిల్లా ఎస్.పి .హర్షవర్ధన్ రాజు ప్రత్యేక చొరవతో విజయవాడ మణిపాల్ ఆస్పత్రి సహకారంతో ఉచితంగా నిర్వహించే బ్రెస్ట్, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు(పాప్ స్మియర్, మామోగ్రాం) విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ (ఏ.ఆర్) ఎస్.ఎస్.వి కృష్ణారావు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అనారోగ్య లక్షణాలు గుర్తిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్యాన్సర్ కు సంబంధించి స్క్రీనింగ్ అనేది ఒక ముఖ్యమైన ప్రక్రియ అన్నారు. వ్యాధి లక్షణాలు కనబడకుండానే వ్యాధి మనలో వ్యాపించిందా..అనేది ముందుగానే గుర్తించే విధానాన్ని స్క్రీనింగ్ అంటారని తెలిపారు. లక్షణాలను గుర్తించిన తర్వాత అవసరమైన పరీక్షలు చేయడం ద్వారా వ్యాధిని కనుక్కునే పద్ధతిని వ్యాధి నిర్ధారణ పరీక్షలు అంటారన్నారు. స్క్రీనింగ్ ద్వారా క్యాన్సర్ ను గుర్తించినట్లయితే ప్రాథమిక దశలోనే, అతి తక్కువ ఖర్చుతో సురక్షితంగా బయటపడవచ్చున్నారు. మహిళా సిబ్బంది, హోమ్ గార్డులు, డి.పి.ఓ సిబ్బంది, వారి కుటుంబాల్లోని మహిళలు అందరూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 26 తేదీన గురువారం వరకూ ఈ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నారన్నారు. స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోనివారు ఎవరైనా ఉంటే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 'బ్లూ బస్' లో ఈ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో మణిపాల్ ఆస్పత్రి



రేడియేషనల్ ఆంకాలజిస్ట్ స్పెషలిస్ట్ వైద్యులు శ్రీమతి డా. శ్రీదివ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి మురళీధర్, జిల్లా పోలీస్ సంక్షేమ ఆస్పత్రి వైద్యురాలు డా.మేరీ సుజాత, ఆర్.ఐ లు టైటస్, శ్రీశైల రెడ్డి, మహిళా ఎస్.ఐ లు పావని,శాంతమ్మ, ఆర్.ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, రవిశంకర్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, మణిపాల్ ఆస్పత్రి క్యాంప్ కో-ఆర్డినేటర్ ఏ.వినోద్ కుమార్, మహిళా కానిస్టేబుళ్లు లక్ష్మీదేవి, మాధవీలత, కృష్ణవేణి, లీల, మహిళా పోలీస్, హోమ్ గార్డులు, డి.పి.ఓ సిబ్బంది, వారి కుటుంబాల మహిళలు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతాహి సేవ, మొక్కలు నాటే కార్యక్రమం

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం, నల్లపు రెడ్డి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛథా హీ సేవా కార్యక్రమం లో భాగంగా మొక్కలను నాటడం జరిగింది, మరియు విద్యార్థినీ విద్యార్థులతో కలిసి వారి సమస్యల పై చర్చించి మాట్లాడడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు చదవాలని చదువు తప్ప వేరే ఆలోచనలు ఉండరాదని, ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి విషయాన్ని అవగాహన చేసుకుని, విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలను ఉద్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పాఠశాల విద్యార్థులు మొబైల్ వాడే సందర్భాలలో మంచి విషయాలను గ్రహించాలని చెడు విషయాలకు ఆకర్షితులు కావద్దని సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా డివి రమణారెడ్డి



పులివెందుల అర్బన్. మేజర్ న్యూస్: పులివెందుల గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా రాయచోటికి చెందిన డి.వి.రమణారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పులివెందులలో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.వి రమణను ప్రొద్దుటూరుకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి బదిలీ సాధారణమే అని పులివెందులలో ఉన్నటువంటి ఆలయాల అభివృద్ధికి తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# ఆచూకీ తెలపండి



యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : యర్రగుంట రైల్వే స్టేషన్ పరిధిలో రైలు నుండి ప్రమాదవశాత్తు జారిపడి మరణించిన వ్యక్తి వివరాలను తెలపాలని, స్టేషన్ ఎస్ఐ 9440627658, కానిస్టేబుల్ 9700675792, నెంబర్లకు వివరాలు అందించాలని ఎస్సై తెలిపారు.

# తాతిరెడ్డి పల్లె గ్రామస్తులు డి ఈ ఆఫీస్ వద్ద ధర్నా



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని తాతి రెడ్డి పల్లి గ్రామంలో లైన్మెన్ గా పనిచేస్తున్న రవి కుమార్ రెడ్డికీ ట్రాన్స్ఫర్ ఆర్డర్ రాగా ఆ గ్రామ ప్రజలు మాకు మా గ్రామానికి లైన్మెన్ గా ఇతనే కావాలి అని ఆ గ్రామస్తులు దాదాపు 60 మంది దాకా పులివెందుల డి ఈ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. అక్కడ డిఇ లేకపోవడంతో అక్కడున్న అధికారులకు అర్జీ ఇచ్చి తప్పకుండా మా గ్రామానికి లైన్మెన్ గా రవికుమార్ కావాలని వారికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తాతిరెడ్డి పల్లె గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థుల మేధాశక్తిని పెంచేందుకే సైన్స్ సంబరాలు



ముద్దనూరు మేజర్ న్యూస్: విద్యార్థిని, విద్యార్థులలో మేధాశక్తిని పెంపొందించేందుకే సైన్స్ సంబరాలకు సంబంధించిన పరీక్షలను నిర్వహించడం జరుగుతోందని ముదునూరు మండలం విద్యాశాఖ అధికారి సుబ్బారావు తెలిపారు.ముద్దనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. 8, 9,10 తరగతులకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షలను నిర్వ హించడం, జరిగిందని ప్రధానోపాధ్యాయుడు రాజబాబు వివరించారు. మొత్తం వందమంది విద్యార్థిని, విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అన్వర్ భాష, ప్రతాప్ రెడ్డి, కుందా భాస్కర్, జయకర్, ధరణి బాబు, అనంత్, ప్రసాద్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ గొప్ప సమగ్రత మానవతావాది

## ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్ : పండిట్ జి దీన్ దయాల్ ఉపాధ్యా య జయంతి సందర్భంగా జమ్మలమడుగు బిజెపి పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పుష్పాంజలి అర్పించిన జమ్మలమడుగు ఎమ్మెల్యే శ్రీ సి. ఆదినారాయణ రెడ్డి . అనంతరం ఆయన మాట్లాడుతూ దీన్ దయాలు ఉపాధ్యాయి మధిరలో 1917లో జన్మించారు ఈయన పండిట్ జి అనే పేరు ద్వారా గొప్ప భారతీయ రాజకీయ నాయకుడిగా ఎదిగారు. పండిట్ జి సమ గ్రత మానవ భావజాలం యొక్క ప్రతిపాదకుడు. భారతీయ జనతా పార్టీ పూర్వగామైన పండిట్ జి భారతీయ జనసం నాయకుడిగా కొనసాగారు. కార్య క్రమం అనంతరం జమ్మలమడుగులో బిజెపి సభ్యత కార్యక్రమంలో ఆదిన ారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు బిజెపి కార్యక ర్తలు విరివిగా పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే - కూటమి ప్రభుత్వ ధ్యేయం

లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని గుణకన పల్లి గ్రామంలో బుధవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు గడ్డం అమర్నాథ్ మాట్లాడుతూ పులివెందుల ఇన్చార్జి టిడిపి నాయకులు మా రెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మేము ఇది మంచి ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. అలాగే ప్రతి ఇంటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను అందించామన్నారు. అలాగే గ్రామ ప్రజల నుండి వచ్చిన అర్జీలు స్వీకరించి ఆయ శాఖ అధికారుల కు సమస్యలు పరిష్కరించేలా చూస్తామని అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులకే ఇది మంచి ప్రభుత్వం గా ప్రజల తో నిరుపించుకున్నమన్నరు. నిరుద్యోగ యువతకు మెగా డిఎస్సీ మీద మొదటి సంతకం చేసిన ఘనత కూటమి ప్రభుత్వమే అన్నారు. అలాగే కూటం ప్రభుత్వం రాగానే పింఛన్లు ఒకేసారి వృద్ధులకు 4,000 పెంచరని, అలాగే వికలాంగులకు 6,000 పెంచిన ఘనత కూటం ప్రభుత్వం అన్నారు. ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. లింగాల టిడిపి నాయకులు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీలకు 1452 కోట్లు ఇచ్చి ప్రాణం పోశారని అన్నారు. నిరుపేదలకు 5 రూపాయలకే అన్నం పెట్టే అన్న కాంటీన్లను పునః ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత



కల్పించామని అన్నారు. దీపావళి నుండి మహిళలకు ఉచితంగా సిలిండర్లు ఇస్తామని అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో మూడు సార్లు అమ్మ వడి ఇచ్చారని, మా ప్రభుత్వంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి 15000 ఇస్తామని అన్నారు. త్వరలోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తామని మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు అభిలాష, రాము, రవి, బాలకృష్ణ, తిరుపాల్రెడ్డి, ప్రకాష్ రెడ్డి,మహేస్, బ్రహ్మ, విజయ్,గంగరాజు, టిడిపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోమనూతల గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం

## మండలలి వ్యవసాయ అధికారి రమేష్




లింగాల,మేజర్న్యూస్: లింగాల మండలంలో కోమన్నోతల గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మురళి మోహన్ రెడ్డి, మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం వల్ల ప్రకృతిని కాలుష్యం చేయడము తో పాటు, అధిక ఖర్చు చేస్తు, నాణ్యత లేని పంట ఉత్పాదన లను సాగు చేయాలన్నారు. భావి తరాలకు మంచి నేల, మంచి ఆహారం అందించాలి అంటే, ప్రతీ రైతు ప్రకృతి వ్యవసాయం పైన అవగాహణ పెంచుకోవాలి, అందులో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది భాస్కర్ రెడ్డి ద్వారా రైతులకు అవగాహన కల్పించడం కోసం వేరుశెనగ పంటలో ఘన, ద్రవ జీవామృతం తయారు చేయడం వంటి అంశాలను తెలిపి, వారి ముందే తయారు చేసి చూపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవస్థాధికారి రమేష్ , ఉద్యాన అధికారి రాఘువేంద్ర రెడ్డి, పశు వైద్య అధికారి సుబ్బా రాయుడు,ప్రకృతి వ్యవసాయ మండల ఇన్చార్జి భాస్కర్ రెడ్డి , రైతు సేవ కేంద్ర సిబ్బంది పవన్,రైతులు పాల్గొన్నారు.

# టూరిజం సబ్జెక్టు చదివితే ఆర్థికంగా ఉపాధి అవకాశాలు

## ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎస్ కుమార్ – చరిత్ర అధ్యాపకులు డాక్టర్ బి.ఆర్ ప్రసాద్ రెడ్డికి ఘనంగా సన్మానం

కడప మేజర్న్యూస్ : కడప నగరంలోని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళ కళాశాలలో అతిధి ఉపన్యాసంలో పాల్గొన్న కర్నూల్ సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎస్ కుమార్, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ బి.ఆర్ ప్రసాద్ రెడ్డి లు, వారిని ఆహ్వానించిన కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి సలీం భాష, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప కోటిరెడ్డి మహిళా కళాశాలకు అధికారిక పనిమీద విచ్చేసిన సిల్వర్ జూబ్లీప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ , చరిత్ర అధ్యాపకులు రావడం జరిగిందన్నారు, చరిత్ర మీద వారికి ఉన్న మక్కువ వల్ల బోధన పట్ల ప్రిన్సిపాల్ కు ఉన్నటువంటి ఫ్యాషన్ వల్ల నిరంతరం విద్యార్థిగా ఉంటూ ఎప్పటికప్పుడు సబ్జెక్టు మీద తెలుసుకోవడం జరుగుతుందన్నారు, కడప మహిళా కళాశాలలో బిఎ చదువుతున్న విద్యార్థులకు ఎకనామిక్ పొటెన్షియాలిటీ ఆన్ హిస్టరీ కల్ టూరిజం అంశం మీద వారు ఉపన్యాసం ఇవ్వడం జరిగిందన్నారు, అనంతరం కర్నూల్ మహిళా కాలేజ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు టూరిజం సబ్జెక్టు చదవడం వలన ఆర్థికంగా ఉపాధిపరంగా మంచి అవకాశాలు పొందవచ్చు అన్నారు, ప్రతి ఒక్కరూ టూరిజం గ్రూపు



సద్వినియోగం చేసుకోవడంతో భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చు అన్నారు, అనంతరం అతిథిలైనా ప్రిన్సిపాల్ కి , అధ్యాపకులకు ఘనంగా సన్మానం చేసిన కడప మహిళా కళాశాల సిబ్బంది, ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగదిపతి డాక్టర్ జి విజయలక్ష్మి దేవి, శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ షాజీరా బేగం, అరుణ, నాగవేణి, రవి శేఖర్ రెడ్డి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు..

# శశిభూషణ్ రెడ్డి నియామకం పై హర్షం

ముద్దనూరు మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డిని మార్క్ ఫెడ్ డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించడంపై బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి ఆ పదవికి న్యాయం చేయగలరని హర్షం వ్యక్తం చేశారు.

# వివిధ క్రీడా పోటీల్లో జిల్లాస్థాయికి ఎంపిక




వేంపల్లె మేజర్న్యూస్: స్కూల్ ఆఫ్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. వాలిబాల్, చెస్, ఖోఖో, కబడ్డీ పోటీల్లో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ బి.చక్ర పాణిరెడ్డి హర్షం వ్యక్తంచేశారు. అలాగే శిక్షణ ఇచ్చిన పిఇటి మాస్టర్లు సోమసుందర్ రెడ్డి, కృష్ణ ప్రసాద్ లను అభినందించారు. ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీల్లో రానించి, రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. క్రీడలతో మానసిక ఒత్తిడిని అధిగమించ వచ్చని, దీంతో క్రీడల్లో మక్కువ చూపాలని విద్యార్థులతో ఆయన కోరారు.

# వరద బాధితులకు సహాయం అందించడం అభినందనీయం

## వీఆర్ఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు – గుజ్జుల ఈశ్వరయ్య




అట్లూరు, మేజర్ న్యూస్: ఇటీవల రాష్ట్రంలో కురిసిన వర్షాలకు వరదనీటి ప్రవాహానికి విజయవాడ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభు త్వం అండగా ఉండాలని పిలుపు ఇచ్చిన మేరకు ఎపి విఆర్ఎ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3 రోజులపాటు విజయవాడ నగరంలోని బుడమేడు, జక్కంపూడి, చెత్త పేట, వాటర్ ట్యాంక్ కాలనీ ,మార్కెట్ యార్డు కాలనీ , చెత్తపేట. అజిత్ సింగ్ నగర్ లలో బాధిత కుటుంబాలకు నిత్యవసరసరుకులు, దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేయడంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బాషా కీలకంగా వ్యవహరించారు దాతల సహకారంతో అసోసి యేషన్ వరద బాధితులకు అండగా నిలిచింది షేక్ బాషా బాధిత కుటుంబాలకు చేసిన సేవలను గుర్తించి విజయవాడ లోని రాష్ట్ర కార్యాలయం లో విఆర్ఎ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య ఘనంగా సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో విఆర్ఎ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముది ఈశ్వరయ్య, బొట్ల నాగసుబ్బయ్య యాదవ్, గుర్రాల హరికృష్ణ రాయల్, కోడూరు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## ఇతర ప్రాంతాల వారికి కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పులివెందల అర్బన్ సీఐ జీవన్ గంగనాద్ బాబు పేర్కొన్నారు. వాటిలో భాగంగా బుధవారం పులివెందుల పట్టణం నందు వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో వాటి నివారణ చర్యల్లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం పులివెందుల పోలీస్ స్టేషన్ ఆవరణలో పట్టణ ఇన్స్పెక్టర్ జీవన్ గంగానాథ్ బాబు మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ ఉంటూ పనులు చేస్తున్న వెస్ట్ బెంగాల్, చత్తీస్ గౌడ, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, ఒడిస్సా ప్రాంతాల నుండి మొత్తం 64 మందిని స్టేషన్ కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి వివరాలు మరియు వేలిముద్రలు నమోదు చేయించడమైనది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంలో ఈ మధ్యకాలంలో వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుండి వచ్చి పనిచేయుచున్న వారిని పూర్తిగా కౌన్సిలింగ్ ఇచ్చి వారి వారికి సంబంధించిన కాంట్రాక్టు వివరాలు సేకరించి ,పనిచేయుచున్న వ్యక్తుల వారి ఆధార కార్డులు ఫోన్ నెంబర్లు నమోదు చేయడం జరిగిందని, దొంగతనాలకు పాల్పడే వ్యక్తులు మీలో ఎవరైనా ఉన్నా సమాచారం తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తులను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఏది ఏమైనప్పటికీ కొద్ది రోజులలోనే దొంగలను పట్టుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఇతర ప్రాంతాల వ్యక్తులు తదితరులు పాల్గొన్నారు.